వరంగల్ వాయిస్
Evening Daily
www.warangalvoice.net
వరంగల్ | సంపుటి : 03 | సంచిక : 263 | శుక్రవారం | 26 ఏప్రిల్ 2024 | పేజీలు : 08 | వెల రూ. 5



## రేపు పార్టీ జెండా ఆవిష్కరించాలి

బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కేటీఆర్ పిలుపు

2 లో..



8లో..

# చీ.. చిల్కోయల 'పాడు'

- రోడ్డుపై పారుతున్న మురుగు నీరు
- దుర్గంధం వెదజల్లుతున్న సైడు కాలువలు
- భరించలేకపోతున్న ప్రజలు



8లో

## యజమాని ఇంటికే కన్నం


ప్రియుడు, అక్కతో కలిసి దోపిడీకి పాల్పడిన పనిమనిషి
అరెస్ట్ చేసిన పోలీసులు | 470 గ్రాముల బంగారం, కారు స్వాధీనం



8లో

## గడువులోగా ఓటరు స్లిప్పుల పంపిణీ

కలెక్టర్ సిక్తా పట్నాయక్



# ఎండ దడ ప్రచార వ్యథ..

## నిప్పుల కొలిమిలా రాష్ట్రం

- సాధారణంకంటే 3, 4 డిగ్రీలు అధికంగా ఉష్ణోగ్రతలు
- ముంచుకొస్తున్న ఎన్నికలు
- ప్రచారంపై అభ్యర్థుల మల్లగుల్లాలు
- జన సమీకరణకు జంకుతున్న నేతలు





వివరాలు 2లో..

లోక్‌సభ ఎన్నికలు అన్ని పార్టీల నేతలకు దడ పుట్టిస్తోంది. రాష్ట్రం నిప్పుల కొలిమిలా మారడంతో దాని ప్రభావం ఎన్నికలపై పడుతోంది. మండుటెండలో ప్రచారం చేసేదెట్లా అంటూ ఉక్కిరిబిక్కిరవుతున్నారు. ఎన్నికలకు సమయం దగ్గర పడుతుండడంతో అభ్యర్థుల్లో ఆందోళన నెలకొంది. సాధారణం కంటే 3, 4 డిగ్రీలు అధికంగా ఉష్ణోగ్రతలు నమోదవుతుండడంతో ప్రచారం చేయడం కష్టతరంగా మారుతోందని వాపోతున్నారు. ఉదయం 8 గంటలకే ఎండలు సుర్రుమనిపిస్తున్నాయి. కొన్ని ప్రాంతాల్లో మబ్బులు పట్టినప్పటికీ వేడిమి తగ్గడం లేదు. అయినప్పటికీ ప్రచారంలో నేతలు తలమునకలవుతున్నారు. గెలుపే లక్ష్యంగా వ్యూహ రచన చేస్తున్నారు. ఇంటింటి ప్రచారాలకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా త్రిముఖ పోటీ నెలకొన్న నేపథ్యంలో ఎవరికి వారే విజయం కోసం పావులు కదుపుతున్నారు. కార్యకర్తలు, నాయకులను కలుస్తూ సాయంత్రం వేళ గ్రూప్ మీటింగులు పెడుతూ ఓటు అభ్యర్థిస్తున్నారు. నామినేషన్ల పర్వం ముగియడంతో నాయకులంతా ప్రచారంపై దృష్టి సారించారు. మండే ఎండలకే దడ పుట్టించేలా ప్రచారాన్ని ముమ్మరం చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నారు.

- వరంగల్ వాయిస్, వరంగల్

# ఎండ దడ ప్రచార వ్యథ..




**నిప్పుల కొలిమిలా రాష్ట్రం**

**సాధారణంకంటే 3, 4 డిగ్రీలు అధికంగా ఉష్ణోగ్రతలు**

**ముంచుకొస్తున్న ఎన్నికలు**

**ప్రచారంపై అభ్యర్థుల మల్లగుల్లాలు**

**జన సమీకరణకు జంకుతున్న నేతలు**

**వరంగల్ వాయిస్, వరంగల్ :** రాష్ట్రంలో గత కొద్ది రోజులుగా ఎండలు తీవ్రతరమయ్యాయి. ఎండలకు తోడు వడగాడ్పులతో రాష్ట్రం నిప్పుల కుంపటిలా మారుతోంది. పగటి ఉష్ణోగ్రతలు 40 నుంచి 45 డిగ్రీల వరకు నమోదవుతున్నాయి. ఉదయం ఎనిమిది గంటలకే భానుడు చుర్రుమనిపిస్తుండడంతో ప్రచారం చేసేందుకు పార్టీల నాయకులు, కార్యకర్తలు భయపడుతున్నారు. రోజు రోజుకూ పెరుగుతున్న ఎండ తీవ్రత అభ్యర్థుల ప్రచారంపై పడుతోంది. పగటిపూట బయటకు వచ్చేందుకే జనం భయపడుతున్న నేపథ్యంలో ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు కూడా ప్రచారానికి విరామమే మంచిదని అభిప్రాయపడుతున్నారు. దీంతో రాజకీయ పార్టీల నేతలు ప్రచార స్టైల్ మార్చారు. ఉదయం ఆరు గంటలకే మార్నింగ్ వాక్ ద్వారా ఇంటింటికీ వెళ్లి ఓట్లను అభ్యర్థిస్తున్న నాయకులు పది గంటల తరువాత కార్యాలయాలకే పరిమితమవుతున్నారు. మళ్లీ సాయంత్రం నాలుగు తరువాతే జనంలోకి వచ్చి ప్రచారం చేస్తున్నారు.

## మే 13న పోలింగ్..

మే 13న పోలింగ్ ఉండడంతో అన్ని ప్రధాన పార్టీలు ప్రచారాన్ని ఇప్పటికీ ముమ్మరం చేశాయి. అయితే భానుడి ఉగ్రరూపంతో కార్యకర్తలు కలిసి రావడం లేదని మదన పడుతున్నారు. దీంతో జనసవిరీకరణ చేయడం, ఇంటింటి ప్రచారం నిర్వహించడం కష్టతరమవుతోందని అభ్యర్థులు వాపోతున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు భరించలేనంత ఎండలు కాస్తున్నాయి. అనేక ప్రాంతాల్లో వడగాడ్పులు కూడా వీస్తున్నాయి. సాధారణంగా ఎన్నికల సమయంలో అన్ని పార్టీల నేతలు ఉదయం నుంచి రాత్రి పదిగంటల వరకు ప్రచారం చేసేందుకు మొగ్గుచూపుతారు. అయితే మండు వేసవిలో ఎన్నికలు కావడంతో అలాంటి ప్రచారాలకు బ్రేక్ పడింది. దీంతో ప్రచారం చేసేవారు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు.

## ప్రచారంపై ప్రత్యేక దృష్టి..

కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ ఎస్ పార్టీలు బరిలో బలమైన అభ్యర్థులను నిలిపిన నేపథ్యంలో ప్రచారంపై ప్రత్యేక దృష్టి సారించారు. అయితే ఎండ దెబ్బకు భయపడి అనేక ప్రాంతాల్లో ఉదయం ఆరుగంటల నుంచి పదిగంటల వరకు ర్యాలీలు, ఇంటింటి ప్రచారాలు నిర్వహిస్తున్నారు. ఆ తరువాత పార్టీ కార్యాలయాల్లో ఆయా సామాజిక వర్గాలు, ఇతర వర్గాల నేతలతో సమావేశాలు, సమీక్షలు నిర్వహించడంతోపాటు అసంతృప్తి నేతలకు బుజ్జగింపులు తదితర కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. సాయంత్రం నాలుగు దాటిన తరువాతే అభ్యర్థులు, కేడర్ బయటకు వచ్చి మరో మారు ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. అయితే ఎండలో ప్రచారం కోసం వచ్చే నాయకులు, కార్యకర్తలకు అయ్యే ఖర్చు పెరుగుతోందని వాపోతున్నారు. ఎప్పటికప్పుడు శీతలపానియాలు, ఐస్ వాటర్‌ను వారికి అందించాల్సి రావడంతో ఖర్చు లెక్కకుమించి జరుగుతోందని వాపోతున్నారు.



## అభ్యర్థులకు అగ్ని పరీక్షే..

పోలింగ్ జరిగే వరకు పోటీలో ఉండే అభ్యర్థులు అగ్ని పరీక్షను ఎదుర్కోక తప్పేలా లేదు. దీనికి ప్రత్యమ్నాయం కూడా లేదనే చెప్పాలి. ఎండలని చెప్పి ఇంట్లో ఉంటే ఓటర్లు పట్టించుకోరు. ఇప్పటికే ప్రధాన పార్టీల అభ్యర్థులు ప్రచార పర్వాన్ని ప్రారంభించి, స్పీడ్ పెంచారు. తెలంగాణలో ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో విజయం సాధించి కాంగ్రెస్ అధికారం కైవసం చేసుకోవడంతో ఆ పార్టీలో జోష్ కనిపిస్తున్నది. ఇదే ఊపును పార్లమెంట్ ఎన్నికల్లో కొనసాగించాలని కాంగ్రెస్ ఉవ్విళ్లూరుతోంది.

## సోషల్ మీడియాపైనే ఫోకస్..

నిప్పులు కక్కుతున్న భానుడి బారి నుంచి నుంచి తప్పించు కొని ప్రచారం నిర్వహించడం కష్టంగా మారిన నేపథ్యంలో ప్రధాన పార్టీల అభ్యర్థులు సోషల్ విరీడియాపై ఆధారపడుతున్నారు. వేడి తక్కువగా ఉండే ఉదయం, సాయంత్రం వేళల్లో సుడిగాలి పర్యటన చేయడంతో పాటు ఆయా ప్రాంతాల్లో చేసిన ప్రచారాన్ని పార్టీలతోపాటు తాము సొంతంగా ఏర్పాటు చేసుకున్న సోషల్ విరీడియా టీమ్‌ల ద్వారా ప్రజల్లోకి తీసుకెళు_న్నారు. వాట్సప్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, ట్విట్టర్ ద్వారా ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. ఎస్ఎంఎస్‌లు, వాయిస్ మెసేజ్‌లు పంపుతూ తమ అభ్యర్థినే గెలిపించాలంటూ వేడుకుంటున్నారు.

## ప్రచారంలో సవాళ్లు..

ఇప్పటికే ప్రధాన పార్టీలన్నీ ప్రచారాన్ని ప్రారంభించి క్షేత్రస్థాయిలో పర్యటనలు సాగిస్తున్నారు. ఈయితే ఆయా పార్టీల ముందు అనేక సవాళ్లున్నాయి. దేశంలో ఆకాశాన్ని అంటిన ధరలతోపాటు నిరుద్యోగుల సంఖ్య గణనీయంగా పెరిగింది. వీటి ప్రభావం రానున్న లోక్‌సభ ఎన్నికల్లో కనిపించనుంది. బీజేపీ విజయావకాశాలపై ఈ రెండు అంశాలు గట్టిగానే దెబ్బతీస్తాయన్న విశ్లేషణలున్నాయి. లోక్‌సభ ఎన్నికల్లో ఓటు వేయడానికి ప్రధానంగా యువత నిరుద్యోగ సమస్యలను పరిగణనలోకి తీసుకుంటే, ధరల పెరుగుదల అంశం ముఖ్యమైనదని గృహిణులు పేర్కొంటున్నారు. అంటే, మొత్తం ఓటర్లలో దాదాపు 50 శాతం మంది ఈ రెండు అంశాల ఆధారంగానే ఓటు వేయబోతున్నారని పలు సర్వేలు పేర్కొంటున్నాయి. పదేండ్లుగా కేంద్రంలో, పలు రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న బీజేపీ నిరుద్యోగం, ధరల పెరుగుదల అంశాలపై పెద్దగా స్పందించలేదనే చెప్పవచ్చు. ఈ రెండు విషయాల్లో ఓటర్ల అసంతృప్తి బీజేపీకి ఇబ్బందికరంగా మారవచ్చు. ధరల పెరుగుదలకు కేంద్రమే కారణమని 26 శాతం మంది భావిస్తుండగా, 12 శాతం మంది మాత్రం రాష్ట్ర ప్రభుత్వాలే కారణంగా చెప్తున్నారు. 56 శాతం మంది రెండూ కారణమంటున్నారు. ఇకపోతే అభివృద్ధిని ప్రధాన అంశంగా పరిగణించి ఓటు వేస్తామని కొంతమంది అభిప్రాయపడుతున్నారు. గత ఐదేండ్లలో జరిగిన అభివృద్ధిని పరిగణలోకి తీసుకొని ఓటేయడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు.

# కాంగ్రెస్‌ను బలపరచండి

**కడియం కావ్యను గెలిపించండి**

**సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి**






**వరంగల్ వాయిస్, వరంగల్ :** దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడి రాజ్యాంగం సంక్షోభంలోకి నెట్టబడిందని, పౌర హక్కులు ధ్వంసం చేయబడుతున్నాయని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం కాజీపేట ఏఆర్ నగర్ లో దీన అధ్యక్షతన సీపీఐ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన నేదునూరి జ్యోతి మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం దేశాన్ని పది సంవత్సరాల్లో విధ్వంసకర విధానాలు అవలంభిస్తూ సమాజంలోని వివిధ సెక్షన్ల మధ్య విభేదాలను సృష్టించిందని ఆరోపించారు. కాంగ్రెస్‌ను బలపరచడం ద్వారా వరంగల్ నియోజకవర్గం నుంచి కడియం కావ్యను గెలిపించడం ద్వారా ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని, లౌకిక వ్యవస్థను బలోపేతం చేయడానికి దోహదపడుతుందన్నారు. ప్రధాని మోడీ ఎలక్ట్రోరల్ బాండ్ల పేరుతో రూ.3.8 లక్షల కోట్లు స్కాం చేసి ఉదారంగా ప్రాజెక్టులను లంచాలు ఇచ్చిన వారికి కేటాయించడం జరిగిందన్నారు. పది సంవత్సరాల భాజాపా పాలనలో రూ.183. 67 లక్షల కోట్ల అప్పు చేసిందని దీంతో దేశంలోని ప్రతి ఒక్క పౌరునికి రూ.1.51 లక్షల అప్పు వేయడం జరిగిందని పేర్కొన్నారు. అనంతరం హనుమకొండ జిల్లా సీపీఐ సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్ మాట్లాడుతూ దేశంలో రైతుల యొక్క ఆదాయాన్ని రెట్టింపు చేస్తానని చెప్పిన మోడీ ప్రభుత్వం రైతు వ్యతిరేక చట్టాలు తీసుకొచ్చి వందలాది రైతుల ప్రాణాలు బలిగొన్నదని ఆరోపించారు. క ఈనెల 29న వరంగల్ హంటర్ రోడ్డులోని డి కన్వెన్షన్ లో కడియం కావ్య గెలుపును కోరుతూ జరిగే ప్రజా సదస్సుకు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

## ఇండియా కూటమిని గెలిపించాలి..

వరంగల్ పార్లమెంట్ కు పోటీ చేస్తున్న ఇండియా కూటమి అభ్యర్థి కడియం కావ్య గెలుపుకు అహర్నిశలు కృషి చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి కోరారు. హనుమకొండ జిల్లా కాజీపేట మండలం సీపీఐ కౌన్సిల్ సమావేశం రాంపూర్ గ్రామంలో శుక్రవారం జరిగింది. భారత రాజ్యాంగం మీద నమ్మకం లేని పాలకులు ప్రజల మధ్య మత ఉన్మాదం రెచ్చగొడుతూ దేశవ్యాప్తంగా ఆదివాసులు గిరిజనులు ముస్లింలు దళితులు క్రిస్టియన్లు మధ్య చిచ్చు పెడుతున్నారని ఆరోపించారు. ఉన్మాదం సృష్టిస్తున్న బీజేపీని ఓడించి ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని కర్రె భిక్షపతి ప్రజలను కోరారు.

# రేపు పార్టీ జెండా ఆవిష్కరించాలి

**బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కేటీఆర్ పిలుపు**

**వరంగల్ వాయిస్, వరంగల్ :** బీఆర్ఎస్ పార్టీ 23వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అన్ని జిల్లా పార్టీ కార్యాలయాల్లో పార్టీ జెండాను ఎగురవేయాలని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ప్రస్తుతం పార్లమెంట్ ఎన్నికల కార్యక్రమాల్లో పార్టీ శ్రేణులు నిమగ్నమైన నేపథ్యంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాలను జిల్లా కార్యాలయ కేంద్రంగా జరుపుకోవాలని సూచించారు. జిల్లా పార్టీ కార్యవర్గంతో పాటు, పార్టీ ప్రజా ప్రతినిధులు, పార్టీ శ్రేణులు ఈ కార్యక్రమాల్లో పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ కార్యకర్తలకు, నాయకులకు, అభిమానులకు పార్టీ తరపున ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఏప్రిల్ 27, 2001 న తెలంగాణ స్వరాష్ట్ర సాధన కోసం పుట్టి, తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి, బంగారు తెలంగాణ నిర్మాణం కోసం పార్టీ అహర్నిశలు కృషి చేసిందన్నారు. తెలంగాణ రాష్ట్ర సమితి, భారత రాష్ట్ర సమితిగా పరిణతి చెంది రైతుల కోసం, శ్రామికుల కోసం, కర్షకుల కోసం, బడుగు బలహీన వర్గాల కోసం, పేద వర్గాల కోసం, వారి అభివృద్ధి కోసం.. పార్టీ పోరాటం కొనసాగిస్తుందని తెలిపారు. రానున్న రోజుల్లోనూ తెలంగాణ ప్రజల కోసం పార్టీ నిరంతరం పనిచేస్తూనే ఉంటుందని ఈ సందర్భంగా కేటీఆర్ ప్రకటించారు. హైదరాబాద్ లోని తెలంగాణ భవన్ లో ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శనివారం ఉదయం 9 గంటలకు కేటీఆర్ పార్టీ జెండా ఆవిష్కరించనున్నారు.

## బీజేపీ ఇంటింటి ప్రచారం



**వరంగల్ వాయిస్, ఆత్మకూర్ :**మండలంలోని కటాక్షపూర్ గ్రామం 90 బూతులో వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి అరూరి రమేష్ గెలుపు కోసం ఇంటింటికి తిరుగుతూ కేంద్రంలో మోడీ సర్కార్ ఉండాలంటే రమేష్ ను గెలిపించాల్సిందిగా ఓట్లు అడిగారు. ప్రజల నుంచి మంచి స్పందన వస్తుందని, అరూరి రమేష్ గెలుపు కోసం పార్టీలకతీతంగా చెబుతున్నారు. పార్టీ సాధారణంగా ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా మళ్లీ ఓట్లు అడగడం సిగ్గు చేటని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేయరని తెలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేవుళ్ల మీద ప్రమాణం చేసి ఇచ్చిన హామీలు నెరవేరుస్తానని చెప్పున్నాడంటే భయపడుతున్నాడని అర్థం అయిపోయిందన్నారు. అయినా, రేవంత్ రెడ్డి మాటలను ప్రజలు పట్టించుకోవడం లేదని, బీజేపీ ఓట్లు వేసి గెలిపిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు ఇర్సడ్ల సదానందం, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి ఉప్పుగల్ల శ్రీకాంత్ రెడ్డి, బూత్ అధ్యక్షుడు వాడికారి రాజు, ఉపాధ్యక్షులు వాడికారి రమేష్, బిలావత్ శ్రీను, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్వాన్ విద్యార్థుల విజయకేతనం



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** తెలంగాణ ఇంటర్ బోర్డ్ ప్రకటించిన ఇంటర్మీడియట్ మొదటి రెండవ సంవత్సరం ఫలితాలలో విద్వాన్ జూనియర్ కళాశాల అద్భుతమైనటువంటి ఫలితాలు సాధించి రాష్ట్రస్థాయిలోనే అత్యుత్తమ ర్యాంకులను సాధించారు. అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు విద్వాన్ కళాశాల యాజమాన్యం బందు వెంకట్, యాట మైపాల్ రెడ్డి, ముప్పిడి జగదీష్ లు మాట్లాడుతూ మా విద్వాన్ కళాశాల విద్యార్థులు ఎంతో క్రమశిక్షణతో, ఉత్తమ ఫలితాల కోసం అహర్నిశలు శ్రమించిన విద్వాన్ కళాశాల అధ్యాపక బృందానికి మనస్ఫూర్తిగా అభినందించడం తెలియజేశారు. అంతేకాకుండా విద్యార్థుల తల్లిదండ్రులకు, శ్రేయోభిలాషులకు పరోక్షంగా ఈ విజయానికి సహకరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. బైపీసీ విభాగంలో స్టేట్ 2 ర్యాంక్ 437/440 సాధించిన కంచు దివ్యను మంత్రి సీతక్క అభినందించారు. ఎంపీసీ ప్రథమ సంవత్సరంలో డి.సిరి గీతాంజలి, కే వర్ష, ఈ.భవాని 466/470, బైపీసీ గ్రూపు కె.దివ్య, ఎం.అనిష్క 437/440, సీఈసీలో కె.మేఘ శ్రీ 482/500, ద్వితీయ సంవత్సరంలో ఎంపీసీలో ఉత్తీర్ణైన వారు బి.అక్షిత 990/1000, బైపీసీలో జి.సునీల్, జి.అనూష 986/1000, సీఈసీలో ఎస్.అక్షర 975/1000 ఉత్తీర్ణత సాధించారు.

## మే 1 నుంచి కరాటే ఉచిత శిక్షణ



**వరంగల్ వాయిస్, పరకాల :** పరకాలలో గత 33 సంవత్సరాల నుంచి ఉచిత కరాటే శిక్షణ ఇస్తున్న సంస్థ క్రియేటివ్ కరాటే డో మే 1 నుంచి జూన్ 10 వరకు ఉచిత కరాటే శిక్షణ శిబిరం నిర్వహిస్తున్నట్లు సీనియర్ కరాటే మాస్టర్ మాడ సంపత్ తెలిపారు. ఆత్మ రక్షణ కోసం కరాటే ఎంతో అవసరమన్నారు. స్థానిక బీఎస్ఎన్ఎల్ కార్యాలయంలో ప్రతిరోజు ఉదయం 5.30. నుంచి 7.00 గం వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. సెల్ఫ్ డిఫెన్స్, ఫిట్ నెస్ సింగిల్, డబుల్ నాన్ చాక్ స్టిక్, 4 సంవత్సరాల బాలబాలికలకు ప్రతేక శిక్షణ ఉంటుందన్నారు.

# ఒత్తిడిని జయించి ముందుకు సాగాలి

## జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



**వరంగల్ వాయిస్, భూపాలపల్లి :** మానసిక ఒత్తిడిని జయించి ముందుకు సాగాలని భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా తెలిపారు. శుక్రవారం ఐడీఓసీ కార్యాలయపు సమావేశపు హాలులో మంచినీటి సరఫరా, అమ్మ ఆదర్శ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పన, గ్రామ పంచాయతీల్లో చేపట్టిన పనులు, ఉపాధి హామీ పథకం పనులు తదితర అంశాలపై ఎంపీడీవోలు, డీపీవోలు, మండల ప్రత్యేక అధికారులు, పంచాయతీ రాజ్, గిరిజన సంక్షేమ, టీఎస్ ఈడబ్ల్యూ ఐడీసీ ఇంజినీరింగ్, విద్యా శాఖ, పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇటీవల గణపూర్ మండలం కరకపల్లి గ్రామ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న పల్లెబోయిన శ్రావణి మరణానికి శ్రద్ధాంజలి ఘటించి, రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ భయం, దిగులుతో సమస్యలు అధిక మవుతాయని, వాటన్నిటినీ అధిగమిస్తూ ధైర్యంగా జీవించాలన్నారు. విధుల నిర్వహణలో ఏదేని సమస్య వస్తే ఎంపీడీఓ, డీపీఓ దృష్టికి తేవాలని, అక్కడ పరిష్కారం కాని పక్షంలో నేరుగా తనకు తెలియజేయాలన్నారు. ప్రతి రోజు సాయంత్రం 4 నుంచి 7 గంటల వరకు కలెక్టరేట్ లో అందుబాటులో ఉంటానని కార్యదర్శులు నేరుగా కలిసి సమస్యను చెప్పాలని తెలిపారు. సమస్యను మనలోనే దాచుకుని మదన పడటం వల్ల అది అనేక రుగ్మతలకు దారి తీస్తుందని, తద్వారా మనసులో మానసిక సంఘర్షణ జరిగి ఆత్మహత్యల వైపు నడిపిస్తుందన్నారు. ఎలాంటి బిడియం లేకుండా నిస్సంకోచంగా తెలియజేయడం వల్ల ఒత్తిడి తగ్గి మనసు ప్రశాంతత సంతరించుకుంతుందని పేర్కొన్నారు. ప్రభుత్వ సిబ్బంది విధుల పట్ల సమగ్రమైన అవగాహన కలిగి ఉండాలని, నిధులు మంజూరులో అత్యంత జాగ్రత్తగా ఉండాలన్నారు. విధుల పట్ల క్రమశిక్షణ, అంకితభావం కలిగి ఉండాలని, మానసికంగా కృంగిపోయి క్షణికావేశంలో అఘాయిత్యాలకు పాల్పడి విలువైన ప్రాణాలను తీసుకోవద్దని సూచించారు. ప్రతి వ్యక్తి జీవితంలో ప్లస్, మైనస్ లు ఉంటాయని, వాటిని అధిగమిస్తూ ధైర్యంగా ముందుకు సాగాలే కానీ, నావల్ల కాదని ఆత్మస్థైర్యాన్ని కోల్పోయి తనువు తాలించడం సమస్యకు పరిష్కారం కాదని తెలిపారు. ప్రతి ఒక్కరికి వారి వారి స్థాయిని బట్టి సమస్యలు ఉంటాయని, ప్రపంచంలో సమస్యలు లేని మనుషులు ఉండరని, ప్రతికూల పరిస్థితిల్లో కూడా మనోధైర్యం కోల్పోకుండా ఉండాలని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శులు విజ్ఞప్తి మేరకు స్టడీ టూర్లు, ఒత్తిడి అధిగమించేందుకు మెడిటేషన్ వంటి కార్యక్రమాలు నిర్వహణకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డీపీఓ నారాయణరావు, జడ్పీ సీఈఓ విజయలక్ష్మి, డీఆర్డీఓ నరేష్, గ్రిడ్ ఈఈ మాణిక్యరావు, అన్ని మండలాల మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, ఏపీవోలు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## మానవ హక్కుల పరిరక్షణకు కృషి చేయాలి



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** మానవ హక్కుల పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నేషనల్ హ్యూమన్ రైట్స్ ఫర్ జస్టిస్ అధ్యక్షుడు మంగళంపల్లి హుస్సేన్ కోరారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో శుక్రవారం అడ్మినిస్ట్రేషన్ ఆఫీసులో జాతీయ మానవ హక్కుల న్యాయ సేవా సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఉమ్మడి వరంగల్ జిల్లా నియోజకవర్గ కమిటీలను ఎన్నుకొని అధ్యక్షుడు మంగళపెల్లి హుస్సేన్ చేతుల మీదుగా కమిటీ సభ్యులకు నియామక పత్రాలు, సర్టిఫికెట్లు అందజేశారు. వరంగల్ జిల్లా కమిటీ సభ్యులు తరిగొప్పుల శంకర్, ఎగ్జిక్యూటివ్ మెంబర్ జె.కిరణ్, జిల్లా ఎడ్యుకేషనల్ సెల్ ధనుంజయ్, రాష్ట్ర కమిటీ మెంబర్ ఎతరాజు నాగరాజు, వరంగల్ నియోజకవర్గ వైస్ ప్రెసిడెంట్ పతంగి మహేష్, నియోజకవర్గ జాయింట్ సెక్రటరీ రమేష్, నియోజకవర్గం ఎగ్జిక్యూట్ మెంబర్ ఖమ్మంపాటి రమేష్, నియోజకవర్గ జనరల్ సెక్రటరీ షేక్ అక్బర్ బాషాలుగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నేషనల్ హ్యూమన్ రైట్స్ జాతీయ అధ్యక్షుడు మంగళంపల్లి హుస్సేన్ మాట్లాడుతూ జిల్లాలో మానవ హక్కుల పట్ల అవగాహన కార్యక్రమాలు చేపడుతూ విద్యార్థులకు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండాలని సభ్యులకు ఆదేశాలు జారీ చేయడం జరిగింది. పేదవారికి ఉచిత న్యాయ సలహాలు ఇవ్వడం జరుగుతుందని గుర్తు చేశారు.

## అరూరి రమేష్ విస్తృత ప్రచారం



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** పదేండ్ల మోడీ పాలనలో దేశం సుభిక్షంగా, సురక్షితంగా ఉందని అందుకు మరోసారి బీజేపీకి ఓటు వేసి దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి అరూరి రమేష్ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం ఉదయం హనుమకొండలోని పబ్లిక్ గార్డెన్స్ లో వాకర్స్ తో కలిసి వాకింగ్ చేస్తూ వారితో మమేకమయ్యారు. దేశాభివృద్ధి కోసం అన్ని వర్గాల ప్రజలు మోడీ పాలనను కోరుకుంటున్నారని, నరేంద్రమోడీ 10 సంవత్సరాల పాలనలో దేశం సుభిక్షంగా, సురక్షితంగా, అభివృద్ధి పదంలో పయనిస్తుందని, మరో సారి బీజేపీకి ఓటు వేసి నరేంద్రమోడీని ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. ఈసారి వరంగల్ పార్లమెంట్ స్థానంలో బీజేపీ అభ్యర్థిగా తనను గెలిపిస్తే ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఇప్పటికీ నరేంద్ర మోడీ కృషితో వరంగల్ నగరంలో స్మార్ట్ సిటీ అమృత్ పథకాలతో పాటు కాజీపేటలో రైల్వే వేగన్ పరిశ్రమ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో క్రమశిక్షణ కమిటీ చైర్మన్ ధర్మారావు, బీజేపీ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ, రాష్ట్ర నాయకులు బొజ్జపల్లి సుభాష్, కార్పొరేటర్లు రావుల కోమల కిషన్, గుజ్జుల వసంత మహేందర్, జిల్లా కార్యదర్శి బైరి శ్రావణ్ కుమార్, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# ప్రతి రైలులో సాధారణ భోగీలను ఐదుకు పెంచాలి

## డాక్టర్ పరికిపండ్ల అశోక్




**వరంగల్ వాయిస్, వరంగల్ :** ప్రతి రైలులో సాధారణ భోగీల సంఖ్యను ఐదుకు పెంచాలని ఐదు సాధారణ భోగీల సాధన సమితి డిమాండ్ చేసింది. ఈ మేరకు సాధన సమితి జాతీయ కన్వీనర్ డాక్టర్ పరికిపండ్ల అశోక్ దేశవ్యాప్త ఉద్యమ కార్యక్రమంలో భాగంగా వరంగల్ బస్టాండ్ ఆవరణలో సాధన కమిటీ కోర్ కమిటీ సభ్యుడు డాక్టర్ ఆడెపు రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో కోటి ఉత్తరాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఐదు సాధారణ భోగీల సాధన కోసం ప్రధానమంత్రికి దేశవ్యాప్తంగా కోటి ఉత్తరాల గాంధీ మార్గంలో ఉద్యమాన్ని వివిధ ప్రాంతాల్లో ప్రజలను చైతన్యం చేస్తూ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతిరోజు దేశవ్యాప్తంగా సుమారు 80 కోట్ల మంది రైళ్ల ద్వారా ప్రయాణిస్తున్నట్లు అనధికార అంచనా ఉండగా ఈ ప్రయాణంలో జనరల్ బోగీల్లో ప్రయాణించే సామాన్యుల పరిస్థితి దయనీయంగా ఆగమ్య గోచరంగా ఉంటుందని, సీట్లు తక్కువగా ఉండటం, బోగీల్లో స్థలం లేకపోవడం, తొక్కిసలాటలు, గాయాలు, కొన్ని సందర్భాల్లో తీవ్ర గాయాలై చిన్నారుల ప్రాణాలు పోయిన సందర్భాలు కూడా ఉన్నాయని ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ అశోక్ పరికిపండ్ల ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అంశాన్ని భారతదేశంలోని ప్రతి ఒక్కరూ ఒక సామాజిక బాధ్యతగా-టు, ది ప్రైమ్ మినిస్టర్, ప్రైమ్ మినిస్టర్ ఆఫీస్, 152 సౌత్ బ్లాక్, రైసినా హిల్స్, న్యూఢిల్లీ-110011 చిరునామాకు మన బాధను, డిమాండ్ ను అభిప్రాయాల్నితెలుపుతూ ఉత్తరం రాసి పంపాలని కోరారు. వివరాలకు 9989310141 లలో సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పుర ప్రముఖులు సీనియర్ సిటిజన్స్ ఉత్తరాలు రాసి పోస్ట్ డబ్బాలో వేశారు. ఈ కార్యక్రమంలో పునర్తు శ్రీనివాస్, ఎండీ ఉస్మాన్, కిరణ్, కొత్తూరు శ్రీనివాస్, తలకోట్ల విజయకుమార్, కొలెపాక రాజు, బొట్టు స్వామి, పెసర రమేష్, కామ శెట్టి రమేష్, గోపి, సుంకా సందీప్, సునీల్ నాయక్ తదితరులు సుమారు 200 మంది ఉత్తరాలు రాసి పోస్ట్ డబ్బాలో వేశారు.

# రైతుల పక్షపాతి బీజేపీ ప్రభుత్వం

## వరంగల్ లోక్ సభ ప్రభారి మురళీధర్ గౌడ్



**వరంగల్ వాయిస్, పరకాల :** రైతుల పక్షపాతి బీజేపీ ప్రభుత్వమని వరంగల్ లోక్ సభ ప్రభారి మురళీధర్ గౌడ్ అన్నారు. పరకాల పట్టణంలోని మయూరి గార్డెన్ లో కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో నియోజక వర్గ రైతుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా బీజేపీ జిల్లా నాయకులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో వరంగల్ లోక్ సభ ప్రభారి మురళీధర్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గత పది సంవత్సరాలు పాలన చేసిన బీఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రెండు పార్టీలు రైతులను ముంచాయన్నారు. రాష్ట్రంలో గత పదేళ్ల బీఆర్ఎస్, కొత్తగా ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వం హామీలను అమలు చేయడంలో విఫలమైందన్నారు. బీఆర్ఎస్ ఎంపీ సీట్లు గెలిచి జాతీయ స్థాయిలో చేసేదేమీ లేదు. కాంగ్రెస్ కు ఓటేస్తే మళ్లీ దోపిడి పాలన, అక్రమాలు వస్తాయని ఆరోపించారు. ఆగస్టు 15 రుణమాఫీ చేస్తామని మరో అబద్ధం ఆడుతుందన్నారు. నరేంద్ర మోడీ రైతుల కోసం కిసాన్ కార్డ్, చిన్న పరిశ్రమల కోసం సబ్సిడీ రుణాలను, ముద్రా రుణాలను, రైతులకు ఎరువులలో సబ్సిడీ ఇచ్చి ఎన్నో రకాలుగా రైతులను ఆదుకుంటున్నాడన్నారు. బీజేపీని అత్యధిక స్థానాల్లో గెలిపించాలని వరంగల్ నియోజకవర్గ ఎంపీ అభ్యర్థి అరూరి రమేష్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లాడి తిరుపతిరెడ్డి, జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ, జిల్లా కిషన్ మోర్చా అధ్యక్షుడు దిండు సారయ్య, పరకాల నియోజకవర్గం కాంటెస్టెంట్ ఎమ్మెల్యే డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి, గుజ్జ సత్యనారాయణ రావు, పార్లమెంటరీ కో కన్వీనర్స్ తాళ్లపెల్లి కుమారస్వామి గౌడ్, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పెద్ది మహేందర్ రెడ్డి, మారపల్లి రామచంద్రారెడ్డి, బెజ్జంకి శేషాద్రి, సింగవేన రవీందర్ యాదవ్, తక్కల్లపల్లి అమృతారావు, బండి కోటేశ్వర్, పోలుసాని తిరుపతిరావు, మధుకర్, మేకల రాజవీరు తదితరులు పాల్గొన్నారు.

## లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగురవేస్తాం



**వరంగల్ వాయిస్, కాటారం :** లోక్ సభ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ జెండా ఎగురవేస్తామని ఆ పార్టీ మండల ఇంచార్జిలు వెల్లడించారు. పార్లమెంట్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీనీ, మోడీ నాయకత్వంలో కమలం పువ్వుకు ఓటేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. పెద్దపెల్లి జిల్లా మంథని శాసనసభ నియోజకవర్గంలోని ఆయా మండలాలకు భారతీయ జనతా పార్టీ పార్లమెంటు ఎన్నికల సందర్భంగా మండలాలకు ఇంచార్జిలను నియమించినట్లు పెద్దపెల్లి జిల్లా, భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు చందుపట్ల సునీల్ రెడ్డి, నిశిధర్ రెడ్డి తెలిపారు. పెద్దపల్లి పార్లమెంటు నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ బలపరిచిన అభ్యర్థి గోమాస శ్రీనివాసును అత్యధిక మెజార్టీతో గెలిపించి మోడీకి కానుకగా అందిస్తామని బొమ్మన భాస్కర్ రెడ్డి అన్నారు. పార్లమెంటు ఎన్నికల సందర్భంగా మహాదేవపూర్ మండలానికి ఇంచార్జిగా కాటారం మండల బీజేపీ మాజీ అధ్యక్షుడు బొమ్మన భాస్కర్ రెడ్డిని నియమించారు. అలాగే కాటారం మండలానికి పిల్లమరి సంపత్ ను, మల్హర్ మండలానికి పాగే రంజిత్ ను, మహా ముత్తారం మండలానికి దుర్గం తిరుపతిని, పలిమెల మండలానికి సిరిపురం శ్రీమన్నారాయణను నియమిస్తూ ఈ మేరకు భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు లేఖలో పేర్కొన్నారు.

## మద్దతు ధర చట్టానికై రైతాంగం ఐక్య ఉద్యమాలు చేయాలి



**వరంగల్ వాయిస్, వరంగల్ :** ఆరుగాలం కష్టపడి దేశ ప్రజానీకానికి అన్నం పెట్టే రైతన్న పండించే పంటలకు మద్దతు ధర చట్టాలు అవసరమని హైకోర్టు రిటైర్డ్ జడ్జి చంద్రకుమార్ అన్నారు. వరంగల్ నగరంలోని లేబర్ కాలనీలో ఉన్న అల్పాహారం ఫంక్షన్ హాల్ లో శుక్రవారం తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో జిల్లా సదస్సు నిర్వహించారు. సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు సోమిడి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో చంద్రకుమార్ మాట్లాడుతూ దేశాన్ని దోచుకుంటున్న వారికి అనుకూలంగా చట్టాలు కాపాడుతున్నాయని కానీ, దేశానికి అన్నం పెట్టే రైతు పండించే పంటలకు చట్టాలు లేవని, ఇది వివిధ రాజకీయ పార్టీల వైఫల్యమైనదని ఆయన విమర్శించారు. ప్రభుత్వాల రైతు వ్యతిరేక విధానాలపై రైతు సంఘాలు ఐక్య ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ సదస్సులో కాకతీయ యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ వెంకట్ నారాయణ, యాదగిరి, ఆచార్యులు వీరస్వామిలతో పాటు రైతు సంఘాల నాయకులు గడ్డం సదానందం, రాచర్ల బాలరాజు, వల్లందాస్ కుమార్ తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఓదెల రాజయ్య, సోమ రామ్మూర్తి, అయిత నాగేష్, ఊరటి హంసల్ రెడ్డి, సిరుల రవీందర్, మోహన్ రావు, బుచ్చిరెడ్డి, అంబయ్య, దామోదర్ రెడ్డి, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## బాటసారులకు మజ్జిగ పంపిణీ



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** వరంగల్ కాశిబుగ్గ లక్ష్మీగణపతి సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో చలివేంద్రంలో "పన్నెండవ" రోజు శుక్రవారం పోతు మధుసూదన్-రాధిక దంపతుల పెళ్ళిరోజు సందర్భంగా మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లక్ష్మీ గణపతి పరపతి సంఘం అధ్యక్షుడు వంగరి రాంప్రసాద్ మాట్లాడుతూ ఈ వేసవి కాలం మొత్తం దాతల సహకారంతో నిత్యం మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని చేపడుతున్నామని తెలిపారు. దాతల సేవలు మరువలేమని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు వంగరి రాంప్రసాద్ , కోశాధికారి దుస్సా కృష్ణ , సహాయ కార్యదర్శి మండల చంద్రశేఖర్, సహాయ కోశాధికారి మామిడాల సతీష్, గౌరవ సలహాదారులు వంగరి రవి, కార్యవర్గ సభ్యులు గాజుల రాజేష్, వంగ ఐలయ్య, కోట నగేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రబెల్లి వర్షారెడ్డికి సేల్స్‌ఫోర్స్‌లో ఉద్యోగం




**వరంగల్ వాయిస్, పరకాల :** స్థానిక మున్సిపాలిటీ కో-ఆప్షన్ సభ్యుడు ఎర్రబెల్లి భాస్కర్ రెడ్డి కూతురు వర్షా రెడ్డి సేల్స్‌ఫోర్స్ సాఫ్ట్ వేర్ సంస్థ లో ఉన్నతమైన ఉద్యోగం సంపాదించడం పట్ల పలువురు అభినందనలు తెలిపారు. ఇది ఇంక్ శాన్ ఫ్రాన్సిస్కో,కాలిఫోర్నియాలో ప్రధాన కార్యాలయం కలిగిన ఒక అమెరికన్ క్లౌడ్-ఆధారిత సాఫ్ట్‌వేర్ కంపెనీ. ఇది కస్టమర్ రిలేషన్షిప్ మేనేజ్‌మెంట్ (సీఆర్ఎం) సాఫ్ట్‌వేర్, అమ్మకాలు, కస్టమర్ సర్వీస్, మార్కెటింగ్ ఆటోమేషన్, ఈ-కామర్స్, అనలిటిక్స్, అప్లికేషన్ డెవలప్‌మెంట్‌పై దృష్టి సారించిన అప్లికేషన్‌లను అందిస్తుంది. ఫిబ్రవరి 1999లో మాజీ ఒరాకిల్ ఎగ్జిక్యూటివ్ మార్క్ బెనియోఫ్ఫ్ స్థాపించబడిన సేల్స్‌ఫోర్స్ 2004లో దాని ఐపీఓను త్వరగా అభివృద్ధి చేసింది. సెప్టెంబర్ 2022 నాటికి సేల్స్‌ఫోర్స్ దాదాపు %ఖూవి%153 బిలియన్ల విలువతో మార్కెట్ క్యాప్ ద్వారా ప్రపంచంలో 61వ అతిపెద్ద కంపెనీగా ఉంది. ఇది 2022లో ప్రపంచంలోనే అతిపెద్ద ఎంటర్‌ప్రైజ్ సాఫ్ట్‌వేర్ సంస్థగా అవతరించింది.ఫార్చ్యూన్ 500 యొక్క 2023 ఎడిషన్‌లో సేల్స్‌ఫోర్స్ 491వ స్థానంలో నిలిచింది,దీని ద్వారా %వి%31,352 మిలియన్ల ఆదాయం వచ్చింది. 2020 నుంచి సేల్స్‌ఫోర్స్ కూడా డౌ జోన్స్ ఇండస్ట్రియల్ యావరేజ్‌లో ఒక భాగం. కాగా ఎర్రబెల్లి భాస్కర్ రెడ్డి కూతురు వర్షారెడ్డి ఈ సంస్థలో సంవత్సరానికి రూ.45 లక్షల ప్యాకేజ్ తో ఉద్యోగం సాధించడం పట్ల భాస్కర్ రెడ్డి కుటుంబం ఆనందోత్సవాలు జరుపుకుంటున్నారు. ఎర్రబెల్లి భాస్కర్ రెడ్డి వరంగల్ క్రెడాయి అధ్యక్షుడు ఎర్రబెల్లి తిరుపతి రెడ్డికి తమ్ముడు.

## సమూహ సదస్సును విజయవంతం చేయండి

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ఈ నెల 28న ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు సమూహ సెక్యులర్స్ రైటర్స్ ఫోరం ఆధ్వర్యంలో హనుమకొండలోని సెనేట్ హాల్, కాకతీయ విశ్వవిద్యాలయంలో 'లౌకిక విలువలు - సాహిత్యం' అనే అంశంపై తెలంగాణ రాష్ట్ర స్థాయి సదస్సు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు కాత్యాయని విద్మహే, మెట్టు రవీందర్, ప్రచారకమిటి సభ్యులు బిల్లా మహేందర్, కోడెం కుమారస్వామి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమా నికి ముఖ్యతిథిగా కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొ. తాటికొండ రమేష్ హాజరవుతారని పేర్కొన్నారు. తెలంగాణ సాహిత్య అకాడమీ పూర్వపు చైర్మన్ డా.నందిని సిధారెడ్డి ప్రారంభోపన్యాసం చేస్తారన్నారు. వక్తలుగా గుమ్మడి అనురాధ, గుంటూరు లక్ష్మీ నరసయ్య, జిలుకర శ్రీనివాస్, సౌదారుణ, ఖాదర్ మొహియుద్దీన్, లోచన్ మొదలైన వారు పాల్గొని లౌకిక విలువలు-సాహిత్య అన్వయం, ఫాసిజం చరిత్ర- స్వరూప స్వభావాలు, డీకోడింగ్ రామాయణ, సాహిత్య రాముడు-రాజకీయ రాముడు అనే అంశాలపై ప్రసంగిస్తారు. అనంతరం ఫాసిజం పోకడలను సాహిత్య వస్తువుగా నిర్వహించటంపై ప్యానల్ డిబేట్ లో రచయితలు పాల్గొంటారని తెలిపారు.

## గుడుంబా స్థావరాలపై ఎక్సైజ్ దాడులు

### ఆరుగురుపై కేసు, ఇద్దరి అరెస్ట్



**వరంగల్ వాయిస్, కాటారం:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఆదేశాల మేరకు కాటారం, మల్హర్ మండలాలలో గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహించినట్లు కాటారం ఎక్సైజ్ ఇన్ స్పెక్టర్ నరేందర్ తెలిపారు. కాటారం, మలహర్ మండలాల పరిధిలోని గంట్ల కుంట, కొయ్యూరు తాండ, ఆద్వాలపెల్లి గ్రామాల్లో గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహించారు. ఈ మేరకు ఇద్దరిని అరెస్టు చేసినట్లు, మరో ఆరుగురుపై కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ ఇన్ స్పెక్టర్ నరేందర్ వివరించారు. ఆయా సంఘటనలో రెండు ద్విచక్ర వాహనాలు, 45 లీటర్ల గుడుంబా, 50 కేజీల బెల్లం, 50 కేజీల చక్కెరను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా సుమారుగా 2900 లీటర్ల చక్కెర పానకాన్ని ధ్వంసం చేసినట్లు పేర్కొన్నారు. ఈ దాడుల్లో కాటా రం ఎక్సైజ్ ఇన్ స్పెక్టర్ నరేందర్, భూపాలపల్లి సీఐ రమ్యా రెడ్డి, రాజ సమ్మయ్య, కాటారం ఎక్సైజ్ సబ్ ఇన్ స్పెక్టర్ కిష్టయ్య, రబ్బాని, కాటారం భూపాలపల్లి ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

## చండీ హెూమం గోడ పత్రిక ఆవిష్కరణ



**వరంగల్ వాయిస్, హైదరాబాద్ :** సనాతన హైందవ ధర్మం అందించిన యజ్ఞాలు, హెూమాలు సకల జనుల శుభం కోసమేనని తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్ రావు అన్నారు. ప్రకృతి ఆరాధనలో హెూమాలు, యాగాది క్రతువులు ప్రధానమైనవని ఆయన తెలిపారు. ఏళ్ల తరబడి తపస్సులు చేసి సాధించి మహా ఋషులు మనకు అందించారని ఆయన పేర్కొన్నారు. శ్రీ శైవ క్షేత్ర పీఠాధిపతులు పరమ పూజ్య శ్రీ శ్రీ శ్రీ శివ స్వామీజీ వారి మంగళ శాసనాలతో శ్రీ శైవ క్షేత్ర వనిత శక్తి అంతర్జాతీయ సంస్థ వారి ఆధ్వర్యంలో ఈ ఏడాది జూన్ 14న అష్టోత్తర హెూమ గుండాత్మక చండీ హెూమం నిర్వహించ తలపెట్టారు. శుక్రవారం కొత్తపేటలోని శ్రీ శైవ క్షేత్ర పీఠంలో ఇందుకు సంబంధించిన గోడపత్రికను ముఖ్య అతిథిగా పాల్గొని డాక్టర్ వకుళాభరణం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వనిత శక్తి నేషనల్ మేనేజింగ్ డైరెక్టర్ అయిత హైమ, శ్రీ శైవ క్షేత్ర పీఠం మేనేజర్ వి.కోటేశ్వరరావు, ధర్మో రక్షితి రక్షితః ట్రస్ట్ అధ్యక్షులు శ్రీనివాసరావు, ఎల్ వి.కుమార్, ఆనంద్ బాబు, నేషనల్ డైరెక్టర్ సత్యలక్ష్మి, రాష్ట్ర అధ్యక్షురాలు నకిరేకంటి రేణుక, మధుసూదన్ గౌడ్, తదితరులు ఆవిష్కరణలో పాల్గొన్నారు.

## సవాల్‌పై నిలబడాలి : రెడ్యానాయక్



**వరంగల్ వాయిస్, డోర్నకల్ :** తెలంగాణ 2వ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సవాల్‌ను స్వీకరించి తన రాజీనామా పత్రంతో అమరుల స్తూపం వద్దకు వచ్చిన సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు వచ్చిన సవాల్ చేసిన సీఎం రేవంత్ రెడ్డి అక్కడికి రాకపోవటం ప్రజలను మోసం చేయటమేనని మాజీ మంత్రి, మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ అన్నారు. శుక్రవారం డోర్నకల్ మండలం మల్లాయికుంట తండాలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేవుళ్లపై ప్రమాణాలు చేసి ప్రజలను మోసం చేసేందుకు సీఎం రేవంత్ ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సవాల్‌ను స్వీకరించి తన రాజీనామా పత్రంతో అమరుల స్తూపం వద్దకు వచ్చిన రేవంత్ స్పందించకపోవటం హాస్యాస్పదమన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయించడమే తమ కర్తవ్యమని, ఆరు గ్యారంటీలపై తొలి సంతకం పెడతామని రేవంత్ మోసగించారని చెప్పారు. ప్రజలను మోసం చేసినందుకుగాను బేషరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. హామీలు అమలు చేయకుండా కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేసిందని ఆగస్టు 15లోగా రుణమాఫీ, 6 గ్యారంటీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆరులో ఐదు గ్యారంటీలు అమలు చేశామని చెప్పడం బోగస్ అని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలు నిజమైతే గన్‌పార్క్ వద్దకు వచ్చి తమ రాజీనామా పత్రాన్ని మేధావులు, సీనియర్ల లాయర్లు, మీడియాకు సమర్పించాలన్నారు. ఆగస్టు 15లోగా రుణమాఫీ, ఆరు గ్యారంటీలు అమలు చేయాలని, లేని పక్షంలో రాజీనామా లేఖను స్పీకర్, గవర్నర్‌కు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎంపీపీ బాలు నాయక్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు నున్న రమణ, సొసైటి అధ్యక్షుడు చేరెడ్డి భిక్షం రెడ్డి, మాజీ సర్పంచులు ధనాకుల వీరయ్య, పూల్ సింగ్, ఆంగోత్ మోహన్, జయరాం, శ్రీనివాస్, ఎంపీటీసీ నంజ్యాల మధు నాగమణి, అంగోత్ హరిష్, చిర్ర శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కడియం కావ్యను గెలిపించండి

### పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**వరంగల్ వాయిస్, కొడకండ్ల :** లోక్ సభ ఎన్నికల సందర్భంగా కొడకండ్ల మండల పార్టీ కార్యాలయంలో శుక్రవారం పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్విని ఝాన్సి రెడ్డి గ్రామ పార్టీ అధ్యక్షులు, ముఖ్యనాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించి నాయకులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని ఝాన్సి రెడ్డి మాట్లాడుతూ రాబోయే లోక్ సభ ఎన్నికల్లో అందరూ కలిసి కట్టుగా పని చేసి అభ్యర్థి కడియం కావ్యను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఎన్నిక ఏదైనా కాంగ్రెస్ పార్టీదే గెలుపు అని ధీమా వ్యక్తం చేశారు. అసెంబ్లీ ఎన్నికల కంటే మన నియోజకవర్గంలో ఎక్కువ మెజారిటీ రావాలని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో కొడకండ్ల మండలం నుంచి ఐదు వేల పైచిలుకు మెజారిటీ అందించారని, లోక్ సభ ఎన్నికల్లో మన అభ్యర్థి కడియం కావ్యకు పది వేలపై చిలుకు మెజారిటీ మీ మండలం నుండి అందించాలని కోరారు. మీరు కష్టపడి పని చెయ్యండి మిమ్మల్ని కాపాడుకునే బాధ్యత మాది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల అధ్యక్షుడు సురేష్ నాయక్, వెంగల్ రావు, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు రాజేష్ నాయక్, మహిళ నాయకులు, వివిధ గ్రామ పార్టీల అధ్యక్షులు, మండల పార్టీ ముఖ్యనాయకులు, తదితరులు, పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీని ప్రధాని చేయాలి



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** జిల్లా కేంద్రంలోని గాంధీ పార్కు ఆవరణలోని కూరగాయల మార్కెట్ లో, స్టేషన్, నెహ్రూ సెంటర్, తొర్రూరు బస్టాండ్, మహబూబాబాద్ లోక్ సభ అభ్యర్థి అయినటువంటి బలరాం నాయక్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే మురళి నాయక్ కోరారు. ఒక్క అవకాశం ఇచ్చి ఇక్కడ ఎంపీ బలరాం నాయక్, కేంద్రంలో రాహుల్ గాంధీని ప్రధానిని చేసే విధంగా ఓటు వేయాలన్నారు. ప్రజలను , కూరగాయలు విక్రయించే మహిళలను, చిన్నలను, పెద్దలను, ముసలవ్వలను ప్రతి ఒక్కరిని వారి వద్దకు వెళ్లి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని ఎమ్మెల్యే మురళి నాయక్ తో పాటు అర్బన్ అధ్యక్షుడు ఘనపురం అంజయ్య ప్రచారం చేశారు. బీజేపీ మతతత్వ రాజకీయాలకు యువత, ప్రజానీకం, కొన్ని రాష్ట్రాలు బలవుతున్నాయని మండిపడ్డారు. మహబూబాబాద్ నియోజకవర్గంలో ఉన్నటువంటి ప్రతిపక్ష నాయకులు ఏ ఒక్కరైనా సరే ఈ మానుకోట అభివృద్ధికి పార్లమెంటు నుంచి తట్టెడు మట్టి తెచ్చి ఇక్కడ పోసిన పాపాన పోలేదని విమర్శించారు. ఈసారి వాళ్లకు తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ ప్రచార కార్యక్రమంలో మానుకోట జిల్లా నాయకులు, పట్టణ నాయకులు, సీనియర్ నాయకులు, వార్డు కౌన్సిలర్లు, నాయకులు, మహిళలు, కార్యకర్తలు, యూత్ నాయకులు, వివిధ విభాగాల నాయకులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## దేవుడు గుడిలో ఉండాలి.. భక్తి గుండెల్లో ఉండాలి

### కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ జీవన్ రెడ్డి



**వరంగల్ వాయిస్, నడికూడ :** వరంగల్ పార్లమెంట్ ఇంచార్జి పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సోషల్ మీడియా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం హైదరాబాద్ జూబ్లీహిల్స్ లోని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి హాజరు కాగా రాష్ట్ర సోషల్ మీడియా చైర్మన్ సోమ రామ్మోహన్ రెడ్డి, రాష్ట్ర సోషల్ మీడియా కోఆర్డినేటర్ పట్టెం నవీన్ పాల్గొన్నారు. ఈ సమావేశానికీ పరకాల నియోజకవర్గం లోనీ అన్ని మండలాల, డివిజన్ కోఆర్డినేటర్స్ తరలి వెళ్లారు. సందర్భంగా రాయిడి జీవన్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలంటే సోషల్ మీడియా పాత్ర అత్యంత ముఖ్యమైందన్నారు. ఏదైనా సమాచారం క్షణాల్లో జనాల్లోకి వెళ్లాలంటే కేవలం సోషల్ మీడియా ద్వారా మాత్రమే సాధ్యమన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ 10 సంవత్సరాల ప్రజా వ్యతిరేకత విధానాలను ప్రజలకు తెలిసేలా చేసే బాధ్యతను ప్రతి ఒక్క సోషల్ మీడియా కోఆర్డినేటర్ తీసుకోవాలని కోరారు. కష్టపడ్డ వారికి గుర్తింపు ఉంటుందన్నారు. పేదోడి రొట్టె మీద పన్ను వేసి ధనవంతులకు దోచిపెట్టే ప్రభుత్వం కాదు కావాల్సింది,పేదోడి ఆకలి తీర్చి వారి అభ్యున్నతికి కృషి చేసే ప్రభుత్వం కావాలన్నారు. అందుకే ఈసారి దోపిడీ బీజేపీ పోతుంది,ప్రజల కాంగ్రెస్ వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో లోక్ సభ సోషల్ మీడియా ఇంచార్జి మహేష్, ఆత్మకూర్ మండలం సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఉడుత రాజేందర్, పరకాల పట్టణ, మండల కోఆర్డినేటర్ గడ్డం శివ కుమార్, నడికూడ మండల కోఆర్డినేటర్ కోడెపాక ప్రశాంత్, గీసుగొండ కోఆర్డినేటర్ కే.పీ పవన్, 15వ డివిజన్ కోఆర్డినేటర్ సిరిమల్ల శరత్, 16 డివిజన్ కోఆర్డినేటర్ ఉదయ్, 17వ డివిజన్ జక్రిపోతుల రంజిత్ పాల్గొన్నారు.

## కొనుగోలు దారుల నుంచి ఆధార్ కార్డు సేకరించాలి

### డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి



**వరంగల్ వాయిస్, కాటారం :** అసాంఘిక కార్యకలాపాలకు పరోక్షంగా అవసరమయ్యే సామాగ్రిని కొనుగోలు చేసే వ్యక్తుల నుంచి ఆధార్ కార్డును తప్పనిసరిగా సేకరించి, భద్రపరచాలని కాటారం డీఎస్పీ గడ్డం రామ్మోహన్ రెడ్డి సూచించారు. ఈ మేరకు శుక్రవారం కాటారం డీఎస్పీ ఛాంబర్ లో కాటారం మండల కేంద్రానికి చెందిన ఎలక్ట్రికల్, హార్డ్ వేర్ దుకాణదారులను పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ మధ్యకాలంలో అటవీ జంతువుల వధ కోసం కరెంటు తీగల ఉచ్చులను ఏర్పాటు చేయడంలో కరెంటు సామాగ్రి వాడుతున్న నేపథ్యంలో దుకాణదారులతో సమావేశం నిర్వహించారు. వన్యప్రాణుల వేట కోసం ఉపయోగించే సామాగ్రిని అనుమానితులకు, అపరిచితులకు అమ్మవద్దని, తప్పనిసరి పరిస్థితుల్లో అమ్మకాలు చేపట్టిన కొనుగోలుదారుల నుంచి ఆధార్ కార్డును సేకరించాలని ఆయన అన్నారు. వన్య ప్రాణుల కోసం అమర్చిన కరెంటు ఉచ్చులకు ఇటీవల కాలంలో పశువులు, రైతులు, తాజాగా కాటారం మండలం నస్తూరుపల్లి అటవీ ప్రాంతంలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంలో రహదారి వెంబడి కూంబింగ్ నిర్వహిస్తున్న సీఆర్పీఎఫ్ జవాన్ కరెంటు ఉచ్చులకు మృత్యువాత చెందడంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయంపై కఠిన నిర్ణయాలను అమలు చేస్తుంది. ఈ నేపథ్యంలో అటవీ ప్రాంతంలోని వన్యప్రాణుల వధ కోసం ఉచ్చులను అమర్చే వేటగాళ్లను గుర్తించడం, వారిపై వేటు వేసేందుకు పోలీసు శాఖ ఇతర శాఖలతో సమన్వయం చేసుకుంటూ నివారణ చర్యలు చేపట్టినట్లు కాటారం డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి, కాటారం ఎస్సై మ్యాక అభినవ్ వివరించారు.

## సమష్టి కృషితో గులాబీ జెండా ఎగురవేద్దాం

### మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్



**వరంగల్ వాయిస్, వరంగల్ :** వరంగల్ తూర్పు నియోజకవర్గంలో 32వ డివిజన్ లో కార్పొరేటర్ పల్లం పద్మ రవి నివాసంలో వరంగల్ తూర్పు నియోజకవర్గ మాజీ శాసనసభ్యుడు నరేందర్ ఆధ్వర్యంలో జరిగిన బూత్ కమిటీల నియామకం సమావేశానికి ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, మాజీ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ హాజరై శుక్రవారం బూత్ కమిటీలు కార్పొరేటర్ పల్లం పద్మరవి అధ్యక్షతన వేయడం జరిగింది. అదేవిధంగా బూత్ కమిటీలకు ఇంచార్జిలను నియమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ తో పాటు డివిజన్ అధ్యక్షుడు పొగాకు సందీప్, మాజీ కుడా డైరెక్టర్ మోడెం ప్రవీణ్, పరదేశి రాజేష్, డివిజన్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## కాళీ బిందెలతో మహిళల ఆందోళన



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** పట్టణంలో బావులు బోరు బావులలో జలశయాలు అడుగట్టడంతో తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని కాలనీ మహిళలు రహదారిపై కాళీ బిందెలతో ఆందోళన నిర్వహించిన సంఘటన మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని హస్తినా పురం, గోపాలాపురం కాలనీలలో చోటుచేసుకుంది. అధికారులకు వ్యతిరేక నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కాలనీ మహిళ కొమురమ్మ మాట్లాడుతూ పట్టణంలో వేసవిలో భానుడి ఎండ వేడిమికి బావులలో జలశయాలు అడుగంటడంతో తాగునీటి కోసం తండ్లాడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. పట్టణంలో మిషన్ భగీరథ మంచినీటి సరఫరాలో తీవ్ర అంతరాయం ఏర్పడి గత 15 రోజులుగా తాగునీరు అందడం లేదని, మంచినీటి సమస్య పై అధికారుల దృష్టికి తీసుకెళ్తే పట్టించుకున్న పాపాన పోలేదని వాపోయారు. గత 15 రోజుల నుంచి దుస్తులు ఉతకలేదని, కనీసం స్నానం చేసి వారం రోజులు దాటిందని, ట్యాంకర్ ల ద్వారానైనా మున్సిపల్ అధికారులు నీటిని కాలనీ వాసులకు అందించాలని కోరారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి పట్టణంలో మంచినీటి సమస్యను తీర్చాలని వేడుకున్నారు.

వరంగల్ వాయిస్ Evening Daily
శుక్రవారం 26, ఏప్రిల్ 2024
www.warangalvoice.net

# ప్రణాళికాబద్ధంగా ప్రజలకు తాగునీరు అందించాలి




**వరంగల్ వాయిస్, ములుగు :** గ్రామాలలో ప్రజలకు ప్రణాళిక బద్ధంగా త్రాగునీరు అందించాలని, నర్సరీ ప్లాంటేషన్లలో మొక్కలకు నిరంతరం నీరు సమృద్ధిగా అందించాలని పంచాయతీరాజ్ రూరల్ డెవలప్ మెంట్ ప్రత్యేక కమిషనర్ బి.షఫీ ఉల్లా అన్నారు. శుక్రవారం కలేక్టరేట్ సమావేశం మందిరంలో పంచాయతీరాజ్ రూరల్ డెవలప్ మెంట్ ప్రత్యేక కమిషనర్ బి.షఫీ ఉల్లా, జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి. శ్రీజ, డీఆర్డీఏ శ్రీనివాస్ కుమార్ లతో కలిసి గ్రామాలలో త్రాగునీరు సరఫరా, నర్సరీల నిర్వహణ, ఉపాధి హామీ పథకం పనితీరుపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీరాజ్ రూరల్ డెవలప్ మెంట్ ప్రత్యేక కమిషనర్ బి.షఫీ ఉల్లా మాట్లాడుతూ గ్రామాలలో ప్రజలకు తాగునీరు అందించాలని నర్సరీ ప్లాంటేషన్ మొక్కలకు సకాలంలో నీరు అందించాలన్నారు. గ్రామాలలో ఉండే ప్రత్యేక అధికారులు నర్సరీల పెంపకంపై యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసుకోవాలని సూచించారు. నర్సరీల నిర్వహణ విషయంలో సిబ్బంది నిర్లక్ష్యం వహించకూడదని నర్సరీ పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. తాగునీరు సరఫరా నర్సరీ ప్లాంటేషన్ పెంపకంలో గ్రామ స్థాయిలో సమస్యలు తలెత్తితే వాటిని వెంటనే త్వరితగతిన పరిష్కరించాలని, సమస్య తీవ్రతను బట్టి సంబంధిత ఉన్నత అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. స్వచ్ఛభారత్ మిషన్ లో భాగంగా అన్ని గ్రామాలు క్లీన్ అండ్ గ్రీన్ గా ఉండాలని, టాయిలెట్స్ కమ్యూనిటీ సోప్ పిట్స్ ఏర్పాటు చేయాలని, గ్రామాలలోని వ్యర్థాలను గ్రామపంచాయతీ ట్రాక్టర్స్ ద్వారా సేకరించి సెగ్రిగేషన్ షేడ్స్ లో జమ చేయాలని పేర్కొన్నారు. గ్రామాలలో ప్లాస్టిక్ రీసైక్లింగ్ చేయాలని ఏదైనా గ్రామంలో ప్లాస్టిక్ వ్యర్థాలు తొలగించకపోతే ఆ స్థానిక గ్రామపంచాయతీ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలని ఎంపీడీవోలను ఆదేశించారు. మండల పరిషత్ డెవలప్ మెంట్ అధికారులు ఉపాధి హామీ పనులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, గ్రామస్థాయి సిబ్బందితో సమీక్ష సమావేశాలు నిర్వహించాలని సూచించారు. ఉపాధి హామీ పనులలో ప్రతి గ్రామం నుంచి రోజువారీగా 150 మంది కూలీలు పాల్గొనే విధంగా వారికి రూ. 250 రూపాయలు కూలి వచ్చే విధంగా చూడాలని, పని ప్రదేశాలలో తప్పని సరిగా షెడ్ నెట్స్, తాగునీరు, మెడికల్ కిట్, ఓఆర్ఎస్ ప్యాకెట్స్ అందుబాటులో ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీడీ ఈజీఎస్ వెంకటనారాయణ, మండలాల ప్రత్యేక అధికారులు, ఎంపీడీఓలు, గ్రామాల ప్రత్యేక అధికారులు, డీఆర్డీఏ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## యువ నేతాజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదానం



**వరంగల్ వాయిస్, పరకాల :** యువ నేతాజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పరకాల పట్టణం, హనుమకొండ జిల్లాకు చెందిన వంగర రాజు-ప్రియాంక దంపతుల కూతురు "వంగర అక్షర" పుట్టినరోజు సందర్భంగా వంగర రాజు-ప్రియాంక దంపతుల సహకారంతో స్వయంకృషి మహిళా సొసైటీ వృద్ధాశ్రమం ములుగు రోడ్డు, హనుమకొండలో ఉన్న వృద్ధులకు 299వ రోజు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వంగర రాజు-ప్రియాంక, వంగర వర్షిత్, వంగర అక్షర, యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షుడు కొత్తకొండ అరుణ్ కుమార్, వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు), కానిస్టేబుల్ బొట్టు కమలాకర్, కోలా రాజేష్, ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్, అలువాల పృథ్వీ, ఉప్పరపల్లి రాజ్ కుమార్ , మునిగాల రాంప్రసాద్, సృజన, జ్యోతి , భావన, బిటుకూరి యాకయ్య, పాలకుర్తి విష్ణు, ఎస్.కె ముస్తఫా, లీగల్ అడ్వైజర్ రాచకట్ల కృష్ణ (హైకోర్ట్ అడ్వకేట్), ఊరటి రవికుమార్, యాద రవికుమార్, చెలిమల్ల అశోక్ కుమార్, తూనం రాము, సీఐఎస్ఎఫ్ కానిస్టేబుల్ వైనాల రమేష్, మోడెం రాజశేఖర్ గౌడ్, నాగవెల్లి కార్తీక్ పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాలలో ధర్మసాగర్ విద్యార్థులు జయకేతనం



**వరంగల్ వాయిస్, ధర్మసాగర్ :** ప్రభుత్వ జూనియర్ కళాశాల ధర్మసాగర్ విద్యార్థులు చరిత్ర సృష్టించారు. రాష్ట్ర స్థాయి ప్రథమ ర్యాంక్ లతో పాటు అనేక మంది ఉత్తమ శ్రేణి మార్కులు పొందారు. ఎంపీసీ ప్రథమ సంవత్సరంలో గొల్ల రిషిక 466, బండారు మనోజ్ఞ 461, బీపీసీ విభాగంలో పుల్లా సాత్విక 437, అరూరి సౌమ్య 423, రాష్ట్ర స్థాయి మార్కులు పొందారు .హెచ్ఈసీ విభాగంలో కొట్టె చందు 432 మార్కులు పొందారు. అలాగే కళాశాల ఉత్తీర్ణత 70 శాతంగా నమోదైంది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ అస్నాల శ్రీనివాస్ రాష్ట్ర స్థాయి మార్క్ లను సాధించిన విద్యార్థులను అభినందించారు. సాధారణ విద్యార్థులతో అసాధారణ ఫలితాలను సాధించామని, స్టడీ అవర్స్, అదనపు పని దినాలు నిర్వహణతో ఉత్తీర్ణత శాతం పెరిగిందని తెలిపారు. తమ పై నమ్మకతో కళాశాలలో తమ పిల్లలను నమోదు చేయించిన తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు చెప్పారు. ధర్మసాగర్ కళాశాలలో చదివే విద్యార్థులకు నాణ్యమైన బోధనతో పాటు ఉన్నత విద్యా చదవటానికి కావాల్సిన సహకారం ప్రోత్సాహం ఇవ్వడానికి అనేక సేవా సంస్థలు ముందుకొచ్చాయని గుర్తు చేశారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తమ పిల్లలను కళాశాలలో చేర్పించాలని కోరారు.

# పకడ్బందీగా పోస్టల్ బ్యాలెట్స్ నిర్వహణ

### అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, ఐటీడీఏ పీఓ చిత్ర మిశ్రా



**వరంగల్ వాయిస్, ములుగు :** పార్లమెంట్ లోక్ సభ ఎన్నికల నిర్వహణ నేపథ్యంలో పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి ఐటీడీఏ పీవో చిత్ర మిశ్రా అన్నారు. శుక్రవారం కలేక్టరేట్ సమావేశ మందిరంలో సెక్టోరల్ అధికారులు, పోస్టల్ బ్యాలెట్ టీమ్స్ కు పోస్టల్ బ్యాలెట్ (ఏవీఎస్సీ, ఏవీపీడీ, ఏవీసీఓ, ఏవీఈఎస్) పై అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి చిత్రా మిశ్రా, జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సీహెచ్ మహేందర్ జితో కలిసి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి మాట్లాడుతూ లోక్ సభ ఎన్నికల నిర్వహణ నేపథ్యంలో పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ, నిబంధనలు, తదితర అంశాలపై దిశానిర్దేశం చేశారు. 85 ఏళ్ల పై బడిన వయోవృద్ధులు, దివ్యాంగులు, ఎసెన్షియల్ సర్వీసెస్ ఓటర్లు, కొవిడ్ బాధితులు తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి ఎన్నికల కమిషన్ పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని కల్పించిందని అన్నారు. మే 3 నుంచి 8 లోగా వారి ఓటును నమోదు చేస్తామని తెలిపారు. ఎసెన్షియల్ సర్వీసెస్ ఓటర్లు ఓటర్ ఫేసిలిటేషన్ సెంటర్ల ద్వారా ఓటు హక్కును వినియోగించుకోవాలని వివరించారు. ఫార్మ్-13%ూ, 13దీ,13జ%ల్లో పోస్టల్ బ్యాలెట్ పేపర్ సీరియల్ నంబర్, అటెస్టెడ్ సంతకంతో పాటు వివరాలను సరైన విధంగా జాగ్రత్తగా నమోదు చేయాలన్నారు. ఎక్కడ ఎటువంటి తప్పులు లేకుండా క్షుణ్ణంగా పరిశీలించి నమోదు చేయాలని సూచించారు. ప్రతి ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్ల వద్ద ఫ్లెక్సీ లు ఏర్పాటు చేసి ఓటర్లకు అవగాహన కల్పించాలన్నారు. నిబంధనల మేరకు ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. పోస్టల్ బ్యాలెట్ కేంద్రాల లోపలికి మొబైల్ ఫోన్లను అనుమతించరాదని పేర్కొన్నారు. ఎవరైనా అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతిరోజూ పోస్టల్ బ్యాలెట్ వివరాలను రిజిస్టర్ లలో నమోదు చేసి సరైన విధంగా నిర్వహించి, రిపోర్టును సంబంధిత అధికారులకు అందజేయాలన్నారు. ఇంటి నుంచి ఓటు వేసే ప్రక్రియను వీడియో రికార్డింగ్ తప్పనిసరిగా సరిగ్గా నిర్వహించాలని తెలిపారు. అనంతరం సంక్షేమ భవనం లో ఏర్పాటు చేయనున్న ఫేసిలిటేషన్ సెంటర్ ను సందర్శించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఆర్డీఓ సత్యపాల్ రెడ్డి, స్థానిక ఎమ్మార్వో విజయభాస్కర్, ఎలక్షన్ డిప్యూటీ తహసీల్దార్ విజయ్ కుమార్, సెక్టోరల్ అధికారులు, పోస్టల్ బ్యాలెట్ టీమ్స్, ఎన్నికల సిబ్బంది, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## నిన్ను మంత్రిని చేసిన చరిత్ర కాంగ్రెస్‌ది

### హరీశ్ రావుకు కాంగ్రెస్ నేత బండి సుధాకర్ గౌడ్ హితవు




**వరంగల్ వాయిస్, హైదరాబాద్ :** అప్పటికి నువ్వు ఎమ్మెల్యే కాకున్నా కూడా నిన్ను మంత్రిని చేసిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది అని, అది హరీష్ రావు గుర్తుంచుకోవాలని కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి బండి సుధాకర్ గౌడ్ హితవు పలికారు. గతాన్ని అప్పుడే మరిచిపోయావా హరీశ్? అని ప్రశ్నించారు. ఉద్యమ సమయంలో తెలంగాణ యువతను రెచ్చగొట్టేందుకు మీద పెట్రోల్ పోసుకొని, అగ్గిపెట్టె మరిచిపోయిన చరిత్ర హరీశ్ రావుదని దుయ్యబట్టారు టీఆర్ఎస్ నాయకులు రెచ్చగొట్టడంతోనే 1200 మంది అమరులయ్యారని, అందులో కేవలం 400 మందిని మాత్రమే ఆదుకొని, మిగతా 800 మందిని విస్మరించిన చరిత్ర బీఆర్ఎస్ ప్రభుత్వానిదని బండి సుధాకర్ విమర్శించారు. అమరుల త్యాగాల పునాదుల మీద రాజ్యమేలి రాక్షసానందం పొందిన మీకు అమరవీరుల స్థూపం వద్ద రాజీనామా డ్రామాలాడే నైతిక హక్కు లేదని బండి హెచ్చరించారు. ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ పార్టీ 17 వేల కోట్ల రూపాయల మిగులు బడ్జెట్ తో తెలంగాణ ఏర్పాటు చేస్తే, బంధుప్రీతితో కొత్త రాష్ట్రాన్ని దోచుకొని అప్పుల కుప్పగా చేసింది కల్వకుంట్ల కుటుంబం కాదా? అని బండి సుధాకర్ ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తుంటే ఓర్వలేని బీఆర్ఎస్ నాయకులు రుణమాఫీ విషయంలో బద్నాం చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుకు పార్లమెంట్ ఎన్నికల ఫలితాలు రెఫరెండం అని సీఎం రేవంత్ రెడ్డి ధైర్యంగా చెప్పారు. బీఆర్ఎస్ గెలవకపోతే మీ పార్టీని రద్దు చేసుకుంటారా? అని ప్రశ్నించారు. ఏదేమైనా సీఎం రేవంత్ రెడ్డి పంద్రాగస్టు నాటికి రుణమాఫీ అమలు చేసి తీరుతారని బండి సుధాకర్ అన్నారు. హరీశ్ రావు, ఇతర బీఆర్ఎస్ నాయకులు చౌకబారు ప్రయత్నాలు మాని, రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు కావాలని బండి సుధాకర్ గౌడ్ హితవు పలికారు.

## నామాల రామకృష్ణకు డాక్టరేట్



**వరంగల్ వాయిస్, కేయూ :** తెలుగు పరిశోధక విద్యార్థి నామాల రామకృష్ణకు తెలుగు విభాగంలో డాక్టరేట్ ను కాకతీయ యూనివర్సిటీ పరీక్షల నియంత్రణ అధికారి ప్రొఫెసర్ ఎస్.నర్సింహాచారి ప్రకటించారు. "వరంగల్ జిల్లా పద్మకవులలో అల్లూరి రాజేశ్వర కవి జీవితం, సాహిత్యం-ప్రత్యేక అధ్యయనం." అనే పరిశోధన పైన ప్రొఫెసర్ కొంక యాదగిరి పర్యవేక్షణలో పరిశోధన చేసి సిద్ధాంత గ్రంధాన్ని సమర్పించినందుకు గాను కాకతీయ యూనివర్సిటీ డాక్టరేట్ ను ప్రకటించింది. హనుమకొండ జిల్లాలోని ఆత్మకూరు మండలం నీరుకుళ్ల గ్రామానికి చెందిన రామకృష్ణ ఉద్యోగ రీత్యా రామగుండం జూనియర్ కళాశాలలో తెలుగు అధ్యాపకుడిగా పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా రామకృష్ణను కాకతీయ యూనివర్సిటీ తెలుగు విభాగంలో అధ్యాపకులు అభినందించారు.

## హార్వెస్టర్ కింద పడి ట్రాక్టర్ డ్రైవర్ మృతి



**వరంగల్ వాయిస్, మరిపెడ :** వరి కోత కోస్తున్న హార్వెస్టర్ కింద ప్రమాదవశాత్తు ఓ ట్రాక్టర్ డ్రైవర్ పడి చనిపోయిన సంఘటన శుక్రవారం మరిపెడ మండలంలోని గాలివారిగూడెం గ్రామ శివారులోని టిలావత్ తండాలో చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం టిలావత్ తండాకు చెందిన టిలావత్ వెంకన్న(36) అదే తండాకు చెందిన ఓ కౌలు రైతు పొలంలో వరి కోత కోస్తున్న హార్వెస్టర్ నుంచి వడ్లు తరలించడానికి తన ట్రాక్టర్ తో వచ్చాడు. లోడింగ్ కోసం ట్రాక్టర్లు పెట్టి ఎదురుచూస్తున్న క్రమంలో వడ్లు అన్ లోడింగ్ చేయడానికి వచ్చిన హార్వెస్టర్ డ్రైవర్ చూసుకోకుండా ముందుకు వెళ్లడంతో హార్వెస్టర్ బకెట్ తగలడంతో క్రింద పడి మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. వెంకన్నకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

# ఫహద్ ఫాసిల్ క్రేజ్‌కు.. మాలీవుడ్ బాక్సాఫీస్ షేక్



కొంతకాలంగా ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలో మాలీవుడ్ సినిమాలు టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తున్నాయని తెలిసిందే. తాజాగా పాపులర్ మలయాళ స్టార్ హీరో ఫహద్ ఫాసిల్ నటించిన తాజా చిత్రం ఆవేశం మరోసారి వార్తల్లో నిలిచింది. యాక్షన్ కామెడీ బ్యాక్‌డ్రాప్‌లో రోమాంచం ఫేం జీతూ మాధవన్ డైరెక్షన్‌లో తెరకెక్కిన ఈ మూవీ విడుదలైన తొలి రోజు నుంచి పాజిటివ్ టాక్‌తో స్క్రీనింగ్ అవుతూ.. నిర్మాతలకు కాసుల వర్షం కురిపిస్తోంది. ఈ చిత్రం గ్లోబల్ బాక్సాఫీస్ వద్ద రూ.100 కోట్లకు గ్రాస్ సాధించిన మాలీవుడ్ మూవీగా నిలిచింది. మరోవైపు కేరళ బాక్సాఫీస్ వద్ద రూ.50 కోట్ల గ్రాస్ సాధించి అరుదైన మైల్‌స్టోన్‌కు చేరుకుని టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలుస్తోంది. పులిమురుగన్, బాహుబలి 2, లూసిఫర్, కేజీఎఫ్ 2, జైలర్, ఆర్‌డీఎక్స్, లియో, ప్రేమలు, మంజుమ్మెల్ బాయ్స్, ది గోట్‌లైఫ్ సినిమాల తర్వాత ఈ మైల్‌స్టోన్ చేరుకున్న 12వ సినిమాగా ఆవేశం రికార్డుల్లోకెక్కింది. మొత్తానికి ఫహద్ ఫాసిల్ క్రేజ్‌కు మాలీవుడ్ బాక్సాఫీస్ షేక్ అవుతుండటంతో అభిమానుల ఆనందానికి అవధులు లేకుండా పోతున్నాయి. 2024 మొదటి త్రైమాసికంలో మాలీవుడ్ నుంచి ప్రేమలు, మంజుమ్మెల్ బాయ్స్, సినిమాలు 100 కోట్ల క్లబ్‌లో ఎంట్రీ ఇచ్చాయని తెలిసిందే. తాజాగా ఆవేశం కూడా ఈ జాబితాలో చేరిపోయింది. ఈ చిత్రాన్ని నజ్రియా నజీమ్ నిర్మించడం విశేషం. ఫహద్ ఫాసిల్ ప్రస్తుతం తెలుగు పాన్ ఇండియా ప్రాజెక్ట్ పుష్ప ది రూల్‌లో నటిస్తున్నాడు. పుష్ప ది రైజ్‌లో ఒకటి తగ్గింది.. అంటూ తనదైన మ్యానరిజంతో అలరించాడు ఫహద్ ఫాసిల్. మరోవైపు తమిళంలో మారీసన్, వెట్టయియాన్ చిత్రాల్లో నటిస్తుండగా.. షూటింగ్ దశలో ఉన్నాయి.






## పెళ్లినాటి గౌనుకు కొత్త అందాలు

స్టార్ నటి సమంత గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. తన అందం, అభినయంతో కోట్లాదిమంది అభిమానులను సంపాదించుకున్న సామ్ తెలుగు, తమిళం, హిందీ భాషల్లో నటించి టాప్ హీరోయిన్‌గా ఎదిగింది. కాగా, గత కొన్ని రోజులగా మయోసైటిస్ కారణంగా సామ్ సినిమాలకు కాస్త బ్రేక్ తీసుకుంది. కానీ, సోషల్ మీడియా వేదికగా మాత్రం తరచూ అభిమానులతో టచ్‌లోనే ఉంటూ వ్యక్తిగత విషయాలను షేర్ చేసుకుంటోంది. తన పెళ్లినాటి గౌనును రీమోడలింగ్ చేయించి ఓ అవార్డు కార్యక్రమంలో ధరించింది. ప్రస్తుతం సామ్ నిర్ణయం చర్చనీయాంశమవుతోంది. సమంత 2017లో నాగచైతన్యను ప్రేమ వివాహం చేసుకున్న విషయం తెలిసిందే. అయితే, పెళ్లైన నాలుగేళ్లకే వీరు విడిపోయారు. ఇక అప్పుడు వీరి వివాహం హిందూ, క్రిస్టియన్ సంప్రదాయాల్లో జరిగింది. క్రైస్తవ పద్ధతిలో జరిగిన వివాహానికి ప్రత్యేకంగా వైట్ గౌన్‌ను సామ్ డిజైన్ చేయించుకుంది. ఆ గౌనును ఇప్పుడు బ్లాక్ కాక్‌టైల్ స్ట్రాప్‌లెస్ గౌనుగా మార్చేసింది. ముంబై వేదికగా జరిగిన 'ఎల్లే సస్టైనబిలిటీ అవార్డుల' కార్యక్రమంలో ఆ బ్లాక్ గౌనును ధరించి స్టేజ్‌పై మెరిసింది.ఇందుకు సంబంధించిన ఫొటోలను సామ్ తన ఇన్‌స్టా ఖాతాలో షేర్ చేసింది. తనకెంతో ఇష్టమైన గౌనును రీమోడలింగ్ చేయించి ఈ కార్యక్రమం కోసం ఉపయోగించినట్లు తెలిపింది. తన అలవాట్లను మార్చుకోవడం, జీవనశైలిని మరింత స్థిరంగా చేసుకోవడంలో పాత దుస్తులను రీమోడలింగ్ చేయించడం కూడా ఒకటని పేర్కొంది. ప్రస్తుతం ఈ ఫొటోలు తెగ వైరల్ అవుతున్నాయి.




## ఇలాంటి చిత్రంలో చేయడానికి ఎవరూ ఆసక్తి చూపించరు




మమ్ముట్టి ప్రధాన పాత్రలో నటించిన 'కాదల్.. ది కోర్' ను ఉద్దేశించి నటి విద్యాబాలన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఆ చిత్రం తనకెంతో నచ్చిందన్నారు. 'ఈ మధ్యకాలంలో నేను ఎక్కువగా మలయాళీ చిత్రాలు చూస్తున్నా. మోహన్‌లాల్ సినిమాలంటే నాకెంతో ఇష్టం. ఆయన చిత్రాల్లో కామెడీ టైమింగ్ బాగుంటుంది. ఇటీవల నేను మమ్ముట్టి యాక్ట్ చేసిన 'కాదల్ ది కోర్' చూశా. ఆయన అద్భుతంగా నటించారు. సినిమా చూసిన తర్వాత దుల్కర్ సల్మాన్‌కు మెసేజ్ పంపించా. ఆ సినిమా నాకెంతో నచ్చిందని చెప్పా. నా సందేశాన్ని మమ్ముట్టికి చేరవేయమన్నా. బాలీవుడ్‌లో ఎంతోమంది స్టార్ హీరోలు ఉన్నప్పటికీ దురదృష్టవశాత్తూ ఇలాంటి చిత్రంలో యాక్ట్ చేయడానికి ఎవరూ ఆసక్తి చూపించరు' అని అన్నారు. అనంతరం ఆమె 'డర్టీ పిక్చర్'పై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'స్మోకింగ్ ఎలా చేయాలో నాకు తెలుసు. కానీ ఎప్పుడూ దాని జోలికి వెళ్లలేదు. 'డర్టీ పిక్చర్' తర్వాత స్మోకింగ్ అలవాటుగా మారింది. కొన్ని రోజులపాటు దానిని కొనసాగించా. దానివల్ల ఆరోగ్య సమస్యలు వస్తాయని అర్థమైంది. దాంతో దానిని దూరం పెట్టా' అని చెప్పారు.



## ప్రభాస్.. కల్కి కోసం

### సారథిలో డాల్బీ మిక్సింగ్ స్టూడియో

హైదరాబాద్ కీర్తిలో మరో అద్భుతం చోటుచేసుకోబోతోంది. విజువల్ రంగంలో ఓ వండర్ ఆవిష్కృతం కాబోతున్నది. హైదరాబాద్‌లోని శ్రీ సారథి స్టూడియోలో సాంకేతికంగా సరికొత్త హంగులతో ఏర్పాటు చేసిన డాల్బీ మిక్సింగ్ స్టూడియో ఈ రోజు ఉదయం 9:30 గంటలకు ప్రారంభమైంది. ప్రస్తుతానికి ఈ స్టూడియోను ప్రభాస్ కల్కి సినిమా కోసం ఉపయోగించనున్నారు. ఈ కార్యక్రమానికి కీరవాణి, నిర్మాతలు కె.ఎల్ నారాయణ, దామోదర ప్రసాద్ , కె.ఎస్ రామారావు ముఖ్య అతిథులుగా హాజరై రిబ్బన్ కట్ చేసి స్టూడియోను ప్రారంభించారు.

